నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 01, జూన్ 2024
పేజీలు: 04

## పండుగల విశిష్టతను భావితరాలకు తెలపాలి



➤ వివరాలు 02లో..

### 100 చెంచు కుటుంబాలు ఉపాధి పొందేలా

# షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తాం..: డాక్టర్ ఏ.శరత్

- మన్ననూరులో ఐటీడీఏ ఏర్పాటుకు సీఎం దృష్టికి తీసుకెళ్తా..
- ఐటీడీఏ అంటే ఇలా ఉండాలనేలా రెండు నెలల్లో మార్పు తీసుకొస్తా..
- చెంచులక్ష్మి మ్యూజియం పూర్తి హంగులతో పునరుద్ధరణకు చర్యలు
- గిరిజన ఆశ్రమ పాఠశాలలు ఎక్కువ నాగర్‌కర్నూల్ జిల్లాలోనే
- ఆర్‌సీఓ కార్యాలయాన్ని మన్ననూర్‌కు మార్చేందుకు ప్రణాళిక
- శ్రీశైలం జాతీయ రహదారిపై చెంచులకు కాంప్లెక్స్ నిర్మాణం
- మన్ననూర్‌లో పర్యటించిన కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ.శరత్



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ మే 31:

**100 చెంచు కుటుంబాలకు ఉపాధి** కల్పించేందుకు పకడ్బందీ ప్రణాళికలు చేపడుతున్నామని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ శరత్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండల%శీ% మన్ననూరు గ్రామాన్ని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ. శరత్, జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ తో కలిసి శుక్రవారం మన్ననూరు చెంచులక్ష్మి మ్యూజియం, పండిత్ నరేంద్ర జి స్మారక భవనం, శానిటింగ్ నాప్కిన్ కేంద్రం,ను పర్యటించారు. తధానంతరం ఐటీడీఏ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మిగతా 2లో..



### బిషప్ తుమ్మబాల పార్థివదేహానికి

# సీఎం నివాళులు



### ప్రజాపాలన రావాలని కోరుకున్న తుమ్మబాల మన మధ్య లేకపోవడం బాధాకరం: సీఎం రేవంత్‌రెడ్డి

### కంటోన్మెంట్ మంచి వ్యక్తిని కోల్పోయింది: జంపన్న

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:

**ప్రజా పాలన రావాలని బిషప్** తుమ్మబాల నాతో చెప్పారని, ఆయన మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ సెయింట్ మేరీ స్కూల్ ఆవరణలో శుక్రవారం బిషప్ తుమ్మబాల పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు జంప న ప్రతాప్ నివాళులు అర్పించారు. అనంతరం రేవంత్ రెడ్డి మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్
శనివారం 01, జూన్ 2024



## పండుగల విశిష్టతను భావితరాలకు తెలపాలి

- ఝాన్సీరాజేందర్ రెడ్డి

**ఫోకస్ న్యూస్, పెద్దవంగర :**

తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీక అయిన వన దేవతల పండుగల విశిష్టతను భావితరాలకు అందజేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ భద్రయ్య మామిడితోటలో జరిగిన ఉప్పలమ్మ పండుగ సందర్భంగా అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఉప్పలమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ పండుగలతో పాటు వన దేవతలను కొలిచే పండుగలు పూర్వం నుంచే కొలిచే ఆచారాలు ప్రతీఏటా కొన సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షులు మురళి గౌడ్, కార్యదర్శులు సైదులు, సతీష్, సీనియర్ నాయకులు ప్రవీణ్ రావు .వెంకన్న నాయక్, శ్యామ్, వేణు, లింగమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## బిషప్ తుమ్మబాల పార్ధవదేహానికి సీఎం నివాళులు

(మొదటిపేజీ తరువాయి..)

మాట్లాడుతూ... తుమ్మబాల తో మంచి అనుబంధం ఉందని, చాలా సన్నిహితుడు అని, అయిన లేని లోటు తీర్చలేమని అన్నారు. గత ఎన్నికలలో వీరితో వచ్చి ప్రార్ధన చేయంచుకున్నానని, ప్రజా పాలన రావాలని నాతో అన్నారని, అయిన ఆశీస్సులతో ప్రభుత్వం ఏర్పాటు చేశామన్నారు. స్వర్గంలో అతని ప్రభువు చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రైడన్ రోజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ం

## మండల కేంద్రంలో టిఎస్ఆర్టీసీ లాజిస్టిక్ కేంద్రం ఏర్పాటు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మే 31:**

బోనకల్ మండల కేంద్రంలో ఖమ్మం బస్టాండ్ కూడలిలో సాయి కృష్ణ సెల్ పాయింట్ వద్ద శుక్రవారం వినియోగదారుల సౌక్యరార్ధం టిఎస్ ఆర్టిసి కార్గో లాజిస్టిక్ కేంద్రం ను డిపో మేనేజర్ బి.శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కార్గో సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ మీ వస్తువులను పార్సిల్ రూపంలో మీ బంధువులకు స్నేహితులు లు పంపించడంతో పాటు,వారి వద్ద నుండి వస్తువులను పొందడం,కోసం అతి తక్కువ ఖర్చుతో టిఎస్ఆర్టిసి కార్గో అతి వేగంగా, నిజాయితీగా, పనిచేస్తుందని, తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు ఆంధ్రాలోని ముఖ్యమైన ప్రాంతాలకు బెంగళూరు, మహారాష్ట్ర లకు కూడా మా సంస్థ సేవలను అందిస్తుందని కావున వినియోగదారులు టి ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్ కార్గో కేంద్ర సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సాయి కృష్ణ సెల్ పాయింట్ యజమాని ఇమ్మడిశెట్టి కృష్ణ,లాజిస్టిక్ సంస్థ ఖమ్మం జిల్లా సేల్స్ మేనేజర్ బీ.వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# 100 చెంచు కుటుంబాలు ఉపాధి పొందేలా షాపింగ్ షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తాం

(మొదటిపేజీ తరువాయి..)





చెంచులక్ష్మి మ్యూజియం పరిసరాలు, షాపింగ్ కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలించారు మ్యూజియంలో ఉన్న మరమ్మతులను చేపట్టేందుకు ప్రణాళికలు తయారుచేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. మ్యూజియం ఆవరణలో పర్యాటక షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి, 100 మంది చెంచులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. అనంతరం సానిటరీ నాప్కిన్ కేంద్రం పరిశీలించి, యంత్రాలు ప్లాన్ చేయడం లేదని చెంచు మహిళలు తెలపడంతో భద్రాచలంలో నడిచే నాప్కిన్ కేంద్రం మాదిరిగానే ఈ యంత్రాలు పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మన్ననూర్ ఐటీడీఏ కార్యాలయంలో అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. చెంచులక్ష్మి మ్యూజియం అభివృద్ధితోపాటు పూర్తిస్థాయి హంగులతో పర్యాటకులకు మరింత ఆహ్లాదకరంగా పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. స్థానిక యువతకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకునేలా ఉండాలని సూచించారు.

ఐటిడిఏ కార్యాలయానికి పూర్తిస్థాయి అధికారులను నియమించేలా ముఖ్యమంత్రి దిష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక చెంచు గిరిజన ప్రజాప్రతినిధులు నాయకులు కలిసి గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ కు పలు సమస్యలను వివరించారు. అనంతరం ఐటీడీఏలో జరుగుతున్న అవకతోపై నల్లమల్ల చెంచు పెద్దలు వినతి పత్రంను అందించారు. ఐటిడిఏ కార్యాలయానికి ప్రత్యేక భవనం కేటాయించాలని అధికారు యంత్రంగాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రాలు సమర్పించారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ భద్రాచలం ఐటిడిఏ మాదిరిగా అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో ఉన్న స్థానిక చెంచు నిరుద్యోగులకు సుమారు 100 కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయని శ్రీశైలం జాతీయ రహదారి వెంట షాపింగ్ కాంప్లెక్స్ కోసం కలెక్టర్ కు, ఇన్చార్జి పిఓ ఇప్పటికే ప్రతిపాదనలు పంపారని, అందుకు సంబంధించి స్థల సేకరణ పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించామన్నారు. చెంచులక్ష్మి టూరిజం హెూటల్లో ట్రైబల్ మ్యూజియాన్ని పూర్తి హంగులతో పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని మ్యూజియంతో పాటు పర్యాటకులకు మరింత ఆహ్లాదకరంగా ఉండేలా సాయంత్రం వేళల్లో ఒక ప్రత్యేక షోగా ఉండబోతుందన్నారు. చెంచు గురుకుల పాఠశాలల సమన్వయకర్త ఆర్ సి ఓ కార్యాలయం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఉండడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, నాగర్ కర్నూల్ జిల్లాలోనే అత్యధికంగా గిరిజన పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలు ఉండటం వలన పిటీజీ గురుకులాల ఆర్సిఓ కార్యాలయాన్ని మన్ననూర్ ఐటిడిఏ కార్యాలయానికి బదిలీ చేస్తున్నామన్నారు. అలాగే 11 పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన మంచినీరు అందించేందుకు ఆర్ ఓ ప్లాంట్ లు కావాలని ప్రతిపాదనలు వచ్చాయని వాటిని కూడా మంజూరు చేస్తున్నామన్నారు. గతంలో చెంచు రైతులకు ప్రతి ఏడాది విత్తనాలు ఎరువులు పూర్తి సబ్సిడీతో ప్రభుత్వం సరఫరా చేసేందుకు దానిని కూడా పునరుద్ధరిస్తున్నామన్నారు. తక్షణమే కావలసిన విత్తనాలను కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశించామన్నారు. చెంచు మహిళా సమాఖ్య ద్వారా జ్ఞాపకం యూనిట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ అది ఉపయోగకరంగా లేకపోవడంతో ప్రస్తుతం భద్రాచలం ఐటిడీఏలో కొనసాగుతున్న యూనిట్ను పరిశీలించి అదే తరహాలో తిరిగి పునరుద్ధరణ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. ఐటిడిఏలో గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న జాఫర్ ను ఇక్కడి నుండి బదిలీ చేయాలని వినతిపత్రంలో చెంచులు కోరుతూ గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి అందించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఇన్చార్జి పిఓ రోహిత్ గోపిడి, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, ఐటిడిఏఓ జాఫర్, జిసిసి మేనేజర్ సంతోష్, ఇంజనీరింగ్ శాఖ డి ఈ వెంకటేశ్వర సింగ్, తాసిల్దార్ సరిత, ఆశ్రమ పాఠశాల వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.


## చెంచుల అభివృద్ధికి అడ్డుపడుతున్న జాఫర్ హుస్సేన్‌ను విధుల నుండి తొలగించాలి

- తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శికి వినతి పత్రం అందించిన చెంచులు
- జిల్లా చెంచు సేవా సంఘం నాయకుల డిమాండ్

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్, మే 31:**



వెనుకబడిన ఆదివాసి చెంచుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నప్పటికీ అందుకు భిన్నంగా ఐటీడీఏ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జాఫర్ హుస్సేన్ చెంచుల అభివృద్ధికి అడ్డుపడుతూ వచ్చిన నిధులను ఇంటికి పంపిస్తున్నారని జిల్లా చెంచు సేవా సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ శరత్ కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. తక్షణమే జాఫర్ హుస్సేన్ ను ఐటిడిఏ కార్యాలయంలో లేకుండా కఠిన చర్యలు తీసుకొని తొలగించాలని వారు లేఖలో పేర్కొన్నారు. 2015 – 16 నుండి 2024 సంవత్సరం వరకు చెంచుల అభివృద్ధి కోసం వచ్చిన నిధులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి సైనికుడైన జాఫర్ హుస్సేన్ లు తక్షణమే విధుల నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. చెంచుల అభివృద్ధి కి అడ్డుపడుతూ... ఎవరైనా ప్రశ్నిస్తే ఏం చేసుకుంటారో చేసుకోండి... అంటూ నిర్రక్షపు సమాధానాలు చెప్పడంతో పాటు అమాయకులైన చెంచులను బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. జాఫర్ హుస్సేన్ పై కఠిన చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీటిడిఏ ప్రెసిడెంట్ కనిమోని శంకరయ్య, మాచారం మాజీ సర్పంచ్ కాట్రాజు పెద్దిరాజు, శ్రీనివాసులు, రాజేంద్రప్రసాద్‌లతో పాటు మరి కొంతమంది చెంచులు పాల్గొన్నారు.





## స్కూల్ విద్యార్థులకు యూనిఫాం అందించడంలో నిర్లక్ష్యం వహించొద్దు

◆ డీపీఎం గోరటి లక్ష్మయ్య

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)–చారకొండ వెంకటేష్ మే 31:**

స్కూలు ప్రారంభం అవుతున్న సందర్భంలో విద్యార్థులకు సకాలంలో స్కూల్ యూనిఫాంలో అందించాలని డిపిఎం గోరటి లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం అమ్రాబాద్ మండల కేంద్రంలోని మహిళా స్వశక్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూనిఫామ్ సెంటర్‌ను ఆయన సందర్శించారు. తదానంతరం డిపిఎం మాట్లాడుతూ.. అమ్రాబాద్ మండల పరిధిలోని మొత్తం 2034 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. మొద టి విడతగా యూనిఫామ్ లు తయారు చేయడం జరుగుతుం దని తెలిపారు. ఇప్పటివరకు 500 కు పైగా విద్యార్థులకు దుస్తులు రెడీ అయ్యావని అన్నారు. విద్యార్థులకు యూనిఫామ్ అందించడంలో నిర్లక్ష్యం చేస్తే బడ్జెట్ అందక మీరే ఇబ్బంది పడతారని వారికి హెచ్చరించారు. పాఠశాలలు ప్రారంభం అయ్యేవరకు విద్యార్థుల హాజరు శాతాన్ని బట్టి యూనిఫామ్ లను సంబంధిత హెచ్ఎం లకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఐకెపి సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు రామ్ రెడ్డి, ఈశ్వర్ సీసీలు, టైలర్లుతో పాటు పాల్గొన్నారు.



## ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసిన ముప్పిడి గోపాల్

◆ రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయం

◆ వివిధ అంశాలపై చాలాసేపు చర్చించిన గోపాల్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి గోపాల్ తెలిపారు. శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముప్పిడి గోపాల్, హైటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును తన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా తో ఘనంగా సత్కరించారు. అనంతరం వివిధ అంశాలపై కొంత సేపు చర్చించడం జరిగిందని గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో అవినీతి తిమింగలాలు

◆ వలవేసి పట్టుకున్న ఏసీబీ అధికారులు!

◆ వనపర్తి విద్యుత్ శాఖ కార్యాలయంలో వెలుగు చూసిన వైనం..

◆ 19000 లంచం తీసుకుంటూ పట్టుబడ్డ విద్యుత్ శాఖ అధికారులు!

◆ విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ బిల్లు చెల్లించడం కోసం లంచం డిమాండ్

◆ ఏసీబీ అధికారులను ఆశ్రయించిన బాధితుడు

◆ వలలో చిక్కిన సూపర్డెంట్, డివిజన్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖలో అవినీతి అధికారులు ఏసీబీ వాళ్లకు చిక్కారు. విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ బిల్లు చెల్లించడం కోసం 19000 లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో వలవేసి పట్టుకున్న ఏసీబీ అధికారులు విద్యుత్ శాఖ అవినీతి అధికారులపై కేసు నమోదు చేశారు. ఆ వివరాలను ఏసీబీ డిఎస్పి శ్రీకృష్ణ గౌడ్ వివరిస్తూ.... వనపర్తి జిల్లా కొత్తకోట మండలం నిర్వెన గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి గత నాలుగు సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో కాంట్రాక్టర్ గా పని చేస్తున్నాడు. అతనికి తెలిసిన బంధు పాలెం గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ అనే వ్యక్తికి పాలెం దగ్గర సీఎంఆర్ దాబా కలదు. పట్టి దాబాకు త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్ అవసరం ఉండి పని చేసేందుకు గాను కాంట్రాక్టర్కు పని అప్పగించడం జరిగింది. అందుకు సంబంధించిన అప్లికేషన్ ఏప్రిల్ 2న కన్స్యూమర్ సర్వీస్ సెంటర్ ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవడం కూడా జరిగింది. దానికిగాను కొత్తకోట ఏ ఈ అధికారులకు సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోగా రూ.2,11,421 ఎస్టిమేషన్ వేయడం కూడా జరిగింది. అందుకుగాను బిల్లు మంజూరు చేయడానికి విద్యుత్ శాఖ సూపర్డెంట్ నాగేంద్ర కుమార్ 10,000, డివిజన్ ఇంజనీర్ నరేంద్ర కుమార్ 10,000, అసిస్టెంట్ ఇంజనీర్ మధుకర్ 1000 రూపాయలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు శుక్రవారం సాయంకాలం 6:50 నిమిషాలకు అవినీతి అధికారులను వలవేసి పట్టుకున్నారు. సూపర్డెంట్ 10000 లంచం తీసుకొని తన డ్రాలో పెట్టుకోగా డి ఈ, ఏ ఈల దగ్గర 9000 ఏసీబీ అధికారులు నమోదు చేసిన డబ్బులను గుర్తించి పట్టుకున్నారు. కేసు దర్యాప్తులో ఉందని వెంటనే అవినీతి అధికారులను నాంపల్లి కోర్టులో ప్రొడ్యూస్ చేస్తామని ఏసీబీ డిఎస్పి శ్రీకృష్ణ గౌడ్ తెలిపారు.



## ఘనంగా శ్రీ శ్రీ మహిశాసుర మర్ధిని కనకదుర్గ అమ్మవారి జాతర

– ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

**అడవిదేవులపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)–మే 31:**



మిర్యాలగూడ నియోజకవర్గం అడవిదేవులపల్లి మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ మహిశాసుర మర్ధిని కనకదుర్గ అమ్మ వారి జాతరలో మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు శ్రీ నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వారి వెంట జిల్లా డీ.సీ.ఎం.యస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జడ్పీటీసీ కుర్ర సేవ్య నాయక్, ఎం.పీ.పీ ధనవత్ బాలాజీ నాయక్, బీ.ఆర్.ఎస్ నాయకులు కొత్త మర్రెడ్డి, కొ ఆప్షన్ సభ్యులు బాబ్జాని, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, ఎం.పీ.టీ.సీ పేర్ల లింగయ్య, మాజీ సర్పంచ్లు భీమా నాయక్, కుర్ర పకీరా నాయక్, కొండల్, ముత్యాలు, పెద్దింటి లింగయ్య, మహేష్ చౌదరి, కలకొండ సత్యం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మికులపై చిత్తశుద్ధి లేదు

◆ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

◆ బిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య

**నేటి ఫోకస్ న్యూస్, హనుమకొండ:**

భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం బిఆర్‌టియు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో జరిగిన కార్మిక సదస్సులో పాల్గొన్న బిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య ఈ సందర్భంగా వేముల మారయ్య మాట్లాడుతూ ఆటో కార్మికుల కుటుంబాలు వీధిన పడ్డ పరిస్థితి వారి కుటుంబాలకు జీవనోపాధికి ప్రతి నెల రూపాయలు 15 వేల భృతి కల్పించి వారి జీవనస్థితి మెరుగుపరిచేందుకు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రయాణ సాధనలపై ఆధారపడి జీవిస్తున్న అన్ని రంగాల కార్మికులను ఆర్థికంగా ఆదుకోవాలి గత ప్రభుత్వం అన్ని జిల్లాలకు కార్మిక సంక్షేమ భవనాల కోసం కేటాయించిన స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టి సరిపడ నిధులు కేటాయించి నిర్మాణాలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ మరియు స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి కార్మిక నివాస ప్రాంతాలలో కార్మిక శాఖ వారు మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య పరీక్షలు చేసి కార్మిక కుటుంబాలకు మెరుగైన చికిత్సను అందించాలి హోటల్ లాడ్జింగ్ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కనీస వేతనం కల్పించాలి భవన నిర్మాణ కార్మికులు చేసుకున్న దరఖాస్తులు దాదాపు 6000 పెండింగ్లో ఉన్నందున వాటిని వెంటనే పరిష్కరించి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఉన్న అనేక సమస్యలపై ఏకగ్రీవ తీర్మానాలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వరంగల్ మాజీ ఎమ్మెల్యే ధ్యాసం వినయ్ భాస్కర్, బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్, కార్మిక సంఘాల నాయకులు, వివిధ కార్మిక సంఘాల పాల్గొన్నారు.








## కార్పొరేట్ కళాశాలలు టెక్నో స్కూళ్లలో అడ్డగోలుగా

# ఫీజులు వసూలు చేస్తే చర్యలు

■ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్,కుషాయిగూడ మే 31:** ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ముఖ్యంగా ఈసీఐఎల్ ఏఎస్ రావు నగర్ ప్రాంతంలోని నారాయణ శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ తదితర కాలేజీలలో విద్యార్థుల నుంచి అడ్డగోలుగా ఫీజులను వసూలు చేస్తే చర్యలు తప్పవని కార్పొరేట్ యాజమాన్యాలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హెచ్చరించారు కార్పొరేట్ కళాశాలలు స్కూళ్లలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నారాయణ శ్రీ చైతన్య కళాశాలలు టెక్నో స్కూల్ల ప్రిన్సిపాల్ లను కలిసి సమస్యను వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలు స్కూళ్ల యాజమాన్యాల దోపిడీపై మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ దృష్టికి అదే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్తానని ఆయన స్పష్టం చేశారు ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ముఖ్యంగా ఈసీఐఎల్ ఏఎస్ రావు నగర్ ప్రాంతంలోని కార్పొరేట్ కళాశాలలు స్కూళ్లలో పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులే చదువుతున్నారని ఆయన గుర్తు చేశారు ట్యూషన్ ఫీజు లంటూ పుస్తకాలు షూస్ కంప్యూటర్ తదితరాలంటూ అడ్డగోలుగా వసూలు చేస్తున్న ఫీజులలో తప్పనిసరిగా కన్సేషన్ రాయితీ కల్పించాలని సంబంధిత యాజమాన్యాలను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు చర్లపల్లి కాలనీల సమాఖ్య %జజూ% ప్రతినిధులు కాసం మైపాల్ రెడ్డి, ఎంపల్లి పద్మా రెడ్డి, నేమూరి మహేష్ గౌడ్, నవీన్ గౌడ్, నాగేశ్వరరావు, రాజేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య తీర్చిన జంపన ప్రతాప్,

# సిఈఓలకు ధన్యవాదాలు



■ జంపన ప్రతాప్ సహకారంతో మంచినీటి బోరు ప్రారంభం

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ :** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ఒకటో వార్డు బాపూజీ నగర్ లో గత 30 సంవత్సరాల క్రితం, అప్పటి బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ చొరవతో ప్రతి రోజు మంచి నీటి ని బస్తీ వాసులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అందించారు. ఇప్పుడు 3 రోజుల కు ఒకసారి నీరు వస్తుందని కాలనీ వాసులు జంపన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో 2007వ సంవత్సరంలో వేసిన బోర్ పాడై పోయిందని బాగు చేయించాలని బస్తీ వాసులు కోరడంతో, వెంటనే బోర్డు సి.ఈ.ఓ మధుకర్ నాయక్, సంబంధిత అధికారులకు బోర్ బాగు చేయించి బస్తీ వాసుల ఇబ్బంది తీర్చాలని, జంపన ప్రతాప్ చెప్పడంతో బోర్ మరమ్మత్తులు చేసి 24 గంటలు బోర్ నీటిని అందుబాటులోకి తెచ్చారు. దీంతో జంపన ప్రతాప్ తో పాటు బోర్డు అధికారులకు బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అజిత్, కరణ్ సింగ్, కంపెల్లి శ్రీకాంత్, మల్లేష్, లక్ష్మణ్, కొమురయ్య, రామారావు, జగన్నాథం, పవన్, స్థానిక మహిళలు మైసమ్మ, లక్ష్మమ్మ, హనుమమ్మ తదితరులు పాల్గొన్నారు.





## మహేశ్వరి సాంస్కృతిక సేవా సంస్థ సంగీత విభావరి ప్రారంభం

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్)-మే 31:** మహేశ్వరి సాంస్కృతిక సేవా సంస్థ సంగీత విభావరి కార్యక్రమాన్ని దీపా రాధనతో ప్రారంభిస్తున్న డాక్టర్ మల్లెపూల వెంకటరమణ.



## డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలని

# సీఈవోకు వినతి

■ సమస్యలపై స్పందించిన సీఈఓకు స్థానిక నేతలు ధన్యవాదాలు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ 2వ వార్డు అర్జున్ నగర్, అన్నా నగర్‌లలో డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, సంద్రపాటి నాగరాజు, స్థానిక నాయకులతో కలసి, బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ యొక్క విషయంపై సీఈఓ మధుకర్ నాయక్ సానుకూలంగా స్పందించి, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులైన చీఫ్ ఇంజనీర్ ఫణి కుమార్, 2వ వార్డు ఇంజనీర్ కృష్ణ సాగర్ లను పిలిపించి వీలైనంత త్వరగా పనులు చేయించాలని చెప్పారు. మా యొక్క సమస్యలను సానుకూలంగా స్పందించినందుకు సీఈఓ మధుకర్ నాయక్ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ 2వ, 3వ వార్డు కాంగ్రెస్ కార్యకర్తలు బిలం మహేందర్, అప్పల నాగేష్ యాదవ్, సంద్రపాటి నాగరాజు, దర్గా, రవికుమార్, ముత్యాల ధర్మేందర్ పాల్గొన్నారు.

## బడిబాట విజయవంతం చేయాలి..:ఎంపిడిఓ

**ఫోకస్ న్యూస్, పెద్దవంగర:** జూన్ 3నుండి 19 వరకు మండల వ్యాప్తంగా బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపిడిఓ వేణుమాధవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బడి బాట కార్యక్రమంపై ఎపిఓ రమణచారితో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు విద్యా సంవత్సరం ప్రారంభంలో జూన్ 3 నుండి 19 వరకు బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సంబంధిత శాఖల అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సత్యనారాయణ, నోడల్ హెచ్ఎం విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

